హైదరాబాద్ వార్త

అంగరంగ వైభవంగా ముగిసిన విశాల్ దివస్

గోషామహల్,నవంబర్ 5 ప్రభాతవార్త: సిక్కుల గురువు గురునానక్‌దేవ్‌జీ 556జయంతోత్సవాలను పురస్కరించుకుని బుధవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన విశాల్‌దీవాన్ ఉత్సవాలు అంగరంగవైభవంగా ముగిసాయి. విశాల్‌దీవాస్ ఉత్సవాలకు నగరంనుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున్న సిక్కులు కుటుంబసమేతంగా తరలివచ్చారు. గురునానక్‌జయంతి ఉత్సవ విశాల్ దీవాన్‌లో గుర్బానీకీర్తనలను భక్తి శ్రద్ధలతో ఆలపించారు. రంగురంగుల పూవ్వులతో అలంకరించినబడిన ప్రధాన వేదికపై సిక్కుల పవిత్ర గ్రంథం ఏర్పాటు చేశారు. నగర కీర్తనలు ఆలపించారు. సిక్కులు తరలివచ్చిపవిత్ర గ్రంథంను దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రభందక్ కమిటి ప్రతినిధులు ఎస్. బల్‌దేవ్‌సింగ్ బగ్గా, సత్యేవేందర్‌సింగ్ బగ్గా, జస్పాల్ సింగ్ తూటేజా, హరిప్రిత్‌సింగ్ గులాటి, సురేందర్‌పాల్‌సింగ్, రంజిత్‌సింగ్‌మదన్, జోగేందర్‌సింగ్ ముజ్రాల్, రవిందర్ సింగ్‌సారనా, అవాతర్‌సింగ్ కందోజా, జగమోహన్‌సింగ్, బచ్చన్‌సింగ్‌లతోపాటు వేలాదిమంది సిక్కులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కాగా ఉచిత

గురునానక్ జయంతి ఉత్సవాల్లో కుటుంబసమేతంగా పాల్గొన్న సిక్కులు

మెడికల్‌క్యాంపు...గురునానక్‌దేవ్‌జీ జయంతి ఉత్సవాలలో భాగంగా ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఉత్సవాలకు విచ్చేసిన బిపి, షుగర్, రక్తపరీక్షలను నిర్వహించారు. అంతేకాకుండా భక్తులకు అన్నదాన చేశారు.

స్వతంత్రులు ఎక్కడ..!

- అంతా గప్‌చుప్ వ్యవహారం - ఒకరిద్దరు తప్ప కనిపించని స్వతంత్రుల ప్రచారం

జూబ్లీహిల్స్, నవంబరు 5, ప్రభాతవార్తః
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్వతంత్రుల చప్పుడు లేకుండా పోయింది. ఎన్నికల ప్రచార ముగింపుకు మరో మూడు రోజులే మిగిలి ఉన్నప్పటికి స్వతంత్ర అభ్యర్థుల ఊసే లేకుండా పోయింది.. ఒకరిద్దరు అభ్యర్థుల ప్రచారం మినహా మిగిలిన అభ్యర్థులు ఎవరూ తెర మీద కనిపించడం లేదు.. తెర వెనుక కొందరు ఇప్పటికే స్వతంత్రులను కొనుగోలు చేయడం వల్లనే ప్రచారంలో వారు కనిపించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

అత్యధికంగా అభ్యర్థులు ఇక్కడి నుంచే..
జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే తొలిసారిగా ఈ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో కలుపుకొని మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో ఇప్పటికే బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ప్రచారాలకు పదును పెట్టాయి. ప్రచారంలో దూసుకెళ్తున్నాయి. పార్టీ ముఖ్యనాయకులతోపాటు కిందిస్థాయి నాయకత్వం మొత్తం నియోజకవర్గంలోనే తమ అభ్యర్థుల గెలుపు కోసం దృష్టి సారించాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారంలో మునిగి తేలుతున్నారు. యుగతులసి పార్టీకి చెందిన అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్‌తోపాటు మరో ఇద్దరు అభ్యర్థులు అక్కడక్కడ ప్రచారం నిర్వహిస్తూ కనిపిస్తున్నారు. కొంతమంది నిరుద్యోగ జేఏసీ తరుపున నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే నిరుద్యోగిపై దాడి జరగడం నియోజకవర్గంలో సంచలనంగా మారింది.

ష్.. గప్‌చుప్..!
స్వతంత్రుల్లో చాలా వరకు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు వేయించినట్లు తెలుస్తుంది. తద్వారా ఏజెంట్ల సంఖ్యను పెంచుకొనేందుకు వీరితో నామినేషన్లు వేయించినట్లు తెలుస్తుంది. మరికొందరు అభ్యర్థులు తాము ప్రచారం చేయకుండా నిశ్శబ్దంగా ఉండేందుకు నేరుగా ప్రధాన పార్టీల అభ్యర్థులను కలిసి సైలంట్ అయ్యారు. ఇంకొందరు ఇంకా బేరసారాల్లోనే ఉన్నారు. మరోవైపు ఒక పార్టీ ఇప్పటికే అత్యధికంగా స్వతంత్రులను తమ ఆధీనంలోకి తీసుకొన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే స్వతంత్రులు ఎవరూ కనిపించడం లేదని స్పష్టమవుతుంది. ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటి ఉండటంతో ప్రతి ఓటును అభ్యర్థులు తమకు అనుకూలంగా మలుచుకోవాలని తాపత్రపడుతున్నారు. దీంతో స్వతంత్రుల ద్వారా ఓటు చీలకండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

పబ్లిక్‌'సిటీ' స్టంట్..

-దూకుడు పెంచిన అభ్యర్థులు
-ఓటర్ నాడి పట్టే బాధ్యత కన్సల్టెన్సీలకు
-వారిచ్చే రిపోర్టుల ఆధారంగా ప్రచార కార్యక్రమాలు

హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:
ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే ఇంటింటికీ తిరడడం వాల్‌పోస్టర్లు వేయడం, లేదా వీధివీధిన మైకుల్లో ప్రచారం చేసేవాళ్లు కానీ ఇప్పుడు ఆపరిస్థితి మారిపోయింది. ఇప్పుడు రాజకీయ పార్టీలు, నాయకులు స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారు. ఎక్కువ ఖర్చుపెట్టకుండానే ఓటర్లకు దగ్గరయ్యేలా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కన్సల్టెన్సీల ద్వారా సమాచారాన్ని సేకరించడం, సోషల్‌మీడియా ఇన్‌ఛార్జ్‌ల నియామకం వంటివి చేపట్టి సామాజిక మాధ్యమాల ద్వారాతమ ప్రచారకార్యక్రమాలను జనాల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రచారంలో భాగంగా పనికొచ్చే ఏఅవకాశాన్ని వారు వదులుకోవడం లేదు. నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు. గత ఎన్నికల తర్వాత అంటీ ముట్టనట్లుగా వ్యవహరించిన నాయకులు సైతం ఇప్పుడు హఠాత్తుగా జనాల్లో తిరుగుతన్నారు. అమ్మా బాగున్నావా..అక్కా బాగున్నావా...అన్నా ఎలా ఉన్నావ్

అంటూ వరసలు కలుపుతున్నారు. శుభకార్యాలకు, చావులకు హాజరవుతున్నారు.

వ్యూహాల బాధ్యత కన్సల్టెన్సీలకు..
అభ్యర్థులు తమ గెలుపుకోసం వ్యవహరించాల్సిన వ్యూహాల కోసం కన్సల్టెన్సీలను ఆశ్రయిస్తున్నారు. బరిలో నిలిచిన నాయకులు ఆకన్సల్టెన్సీల సూచనలు, సలహాల మేరకే పనిచేస్తున్నారు. ఆయా కన్సల్టెన్సీల సూచనల మేరకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు సోషల్ మీడియాలో తమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించేందుకు పీఆర్‌ఓలను, పీఏలను సోషల్‌పోస్ట్ ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుంటున్నారు. దీంతో నాయకులు పర్యటన వివరాలను నోట్ చేసుకుంటూ వారు షెడ్యూల్ విడుదల చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలు వివరాలతో కూడిన పత్రికా ప్రకటలు విడుదల చేస్తున్నారు.

సోషల్ మీడియాకే అధిక ప్రాధాన్యత..
ఇప్పుడున్న ప్రచారణ సాధనాల్లో సోషల్ మీడియాదే అగ్రతాంబూలం కావడంతో అభ్యర్థులు తాము చేసిన కార్యక్రమాలను ఫేస్‌బుక్ వాట్సప్ ట్విట్టర్ ద్వారా పోస్ట్ చేసేందుకు బూత్‌లెవల్లో సోషల్‌మీడియా ఇన్‌ఛార్జ్‌లను నియమించుకుంటున్నారు. వారు ప్రత్యేకంగా ఫోటోషాప్‌లో డిజైన్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయిస్తున్నారు. ఇలా అప్‌డేట్ చేసేందుకు డివిజన్‌కు ఒకరిని నియమించి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు.నేతల సభలు సమవేశాలకు సంబంధించిన ఫోటోలు ప్రసంగాలు వీడియోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. విలేకరుల సమావేశాలు, సభలను ఫేస్‌బుక్, యూట్యూబ్ చానళ్లలో లైవ్‌లు సైతం పెడుతున్నారు.

ఫాలోకాకున్నా .ప్రకటనలు ప్రత్యక్షం
కొందరు నేతలు సామాజిక మాధ్యమాల్లో సొంతంగా ఖాతాలు తెరిచి ముందుభాగంలో వచ్చేలా ప్రకటనలు ఇస్తున్నారు. నిర్ణీత రుసుముతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఈవ్యవస్థ అందుబాటులో ఉంది. యూట్యూబ్ తరహాలో ఈప్రకనలు ఖాతాదారులందరికీ వర్తిస్థాయి. రీల్స్,పోస్టులు చూస్తున్నప్పుడు అభ్యర్థుల ప్రకటనలు విరివిగా వస్తాయి. ఆయా అభ్యర్థుల ఖాతాలను ఫాలో అవ్వకుండా ప్రకనటలు కనిపిస్తాయి.

నగరానికి "కార్తీక శోభ"

-పౌర్ణమివేళ ఆలయాలకు పోటెత్తిన భక్తులు

హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:
పరమ శివునికి ప్రీతికరమైన కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం గ్రేటర్‌లోని ప్రముఖ ఆలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. నగరంలోని వివిధ శివాలయాలకు తెల్లవారుజాము నుండే భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. గుడిలో అభిషేకాలు నిర్వహించి మహిళలు తులసి, ఉసిరి కోటల వద్ద దీపారాధన చేసి, లక్ష వత్తులను వెలిగించారు. కాగా అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్తీక పౌర్ణమి అనేది హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మహిమాన్వితమైన మాసంగా పురాణాలు చెప్తున్నాయి. ఈ పవిత్రత, ఆచరణలు కార్తీక మాసం లో వచ్చే పౌర్ణమి రోజున శివుడిని, విష్ణువును ఆరాధించడాన్ని ఎంతో శ్రేష్టంగా పరిగణిస్తారు. అలాగే ఈ పౌర్ణమి రోజు శివాలయాల్లో రుద్రాభిషేకం, మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకాలను చేయించడం వల్ల ఆ పరమశివుడు ప్రసన్నుడై భక్తుల అభీష్టాలను తీరుస్తాడని గాడమైన విశ్వాసం

కార్తీక దీపాల వెలుగులో ఉజ్జయినీ మహాకాళీ ఆలయం

-జ్వాలా తోరణంలో పాల్గొన్న ఈ ఓ మనోహర్‌రెడ్డి.

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో కార్తీక దీపాల వెలుగులు,జ్వాలా తోరణం.

బేగంపేట,నవంబరు 5,ప్రభాతవార్త
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం మొత్తం కార్తీక దీపాల శోభతో కళ కళ లాడింది.దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు దేవాలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భజనలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి జ్వాలా తోరణం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయంలో వివిధ ప్రాంతాల్లో కార్తీక దీపాలు వెలిగించడంతో ఆలయం మొత్తం దీపాల కాంతులతో ధగ ధగ లాడిపోయింది.పెద్ద సంఖ్యలో మహిళలు కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలు వెలిగించారు.

ఐటి కారిడార్ రంగ్‌లాల్ కుంటకు పూర్వ వైభవం

గచ్చిబౌలి, నవంబరు 5 ప్రభాతవార్త : గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలోని రంగ్‌లాల్ కుంట చెరువు పూర్వ వైభవం సంతరించుకుంది. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో, ఆహ్లాదకర వాతావరణంతో కనువిందు చేసిన చెరువు మధ్యలో అభివృద్ధి దెబ్బకు అనవాళ్లు కోల్పోయి అవసాన దశకు చేరింది. ఈ చెరువు చుట్టూ కార్యకలాపాలు చేపడుతున్న ఐటి సంస్థల చూపు రంగ్‌లాల్ కుంట మీద పడడంతో మరోసారి చెరువుకు పునరుజ్జీనం లభించింది. సామాజిక బాధ్యతలో భాగంగా వర్చుసా సాఫ్ట్‌వేర్ సంస్థ సిఎస్ఆర్ నిధులతో చెరువును సుందరంగా తీర్చిదిద్దింది. దీంతో మరోసారి రంగ్‌లాల్ కుంట చెరువు స్వచ్ఛమైన నీరు, పచ్చటి ఆహ్లాదకరమైన వాతావరణంతో స్థానికులకు అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు అభివృద్ధి చేసిన చెరువును బుధవారం తెలంగాణ పిఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, టిజిఐఐసి అధికారులు, వర్చుసా సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...శేరిలింగంపల్లి మండల పరిధిలోని నానక్‌రాంగూడ సర్వే నెంబరు 106లో 2.28 ఎకరాల విస్తీర్ణంలో రంగ్‌లాల్ కుంట ఉండగా, ఎఫ్‌టిఎల్‌తో కలిపి చెరువు విస్తీర్ణం 5.36 ఎకరాల్లో విస్తరించి ఉంది. గతంలో ఈ చెరువు నీటితో చుట్టు ప్రక్కల రైతులు వ్యవసాయం చేశారు. కాగా గచ్చిబౌలి ఐటీ కారిడార్ ఏర్పాటుతో చెరువు చుట్టూ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పుట్టుకురావడంతో చెరువు రానురాను కనుమరుగు దశకు చేరింది. చెరువులో కొంత

ఐటి కారిడార్‌లో ఆద్దాల భవంతుల మధ్య సుందరంగా కనిపిస్తున్న రంగ్‌లాల్ కుంట చెరువు

అభివృద్ధి చేసిన చెరువును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ తదితరులు

భాగం కబ్జాలకు గురికాగా, రహదారుల కోసం చెరువు మధ్యలో నుంచి రోడ్డు వేయడం చెరువుకు శాపంగా మారింది. ఒకప్పుడు నిండ నీటితో కళకళలాడిన చెరువు నీటి కుంటగా మారడంతో ఐటి కారిడార్‌లో ఉన్న వర్చుసా సంస్థ చెరువు పునరుద్ధరణకు ముందుకు వచ్చింది. సామాజిక బాధ్యతలో భాగంగా సిఎస్ఆర్ నిధులతో మిగిలి ఉన్న చెరువును పూర్తిగా అభివృద్ధి చేసింది. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మరోసారి చెరువు కబ్జాకు గురికాకుండా చర్యలు చేపట్టారు. దీంతో పాటు చెరువు చుట్టూ కట్టను ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు చేపట్టి ఏడాది పొడవునా స్వచ్ఛమైన వర్షపు నీరు ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. దీని కారణంగా ప్రస్తుతం చెరువులో 24 మిలియన్ లీటర్ల నీరు నిల్వ ఉండి స్వచ్ఛంగా కనిపిస్తుంది. చెరువు కట్ట చుట్టూ గ్రీనరీ, మొక్కలు ఏర్పాటు చేయడంతో పచ్చదనం పరుచుకోగా, ఇక్కడ 14 స్థానిక జాతుల పక్షులు, సీతాకోకచిలుకలు, జంతువులు అవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. వాకింగ్ ట్రాక్‌ను రంగురంగుల పూల మొక్కలతో పాటు స్థానికులు సేదతీరేందుకు గెజిబో, పెర్గోలా, సీటింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశారు. పూర్తిగా అభివృద్ధి చేసిన చెరువును బుధవారం ప్రారంభించి స్థానికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఐటి కారిడార్‌లోని ఎత్తైన సాఫ్ట్‌వేర్ సంస్థల భవనాల మధ్య రంగ్‌లాల్ కుంట ప్రస్తుతం సుందరంగా కనిపిస్తుంది.

బేసిక్ పోలీసింగ్‌ను మరవొద్దు

-వ్యవస్థ ప్రతిష్టతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు
-తమ పరిధిలో జరిగే విషయాలకు ఎస్‌హెచ్‌వోలదే పూర్తి బాధ్యత
-హైదరాబాద్ సిపి విసి సజ్జనార్

హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:
విధి నిర్వహణలో బేసిక్ పోలీసింగ్‌ను మరవొద్దని, కోర్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వర్తిస్తే నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అన్నారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, విధి నిర్వహణలో నిరక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఐసీసీసీ ఆడిటోరియంలో సీనియర్ పోలీస్ అధికారులు, సిపి సమీక్షా సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు నిర్వహణ, నేరాల నియంత్రణదర్యాప్తు, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌టెక్నాలజీ అడాప్షన్, మానవ వనరుల నిర్వహణ, తదితర అంశాల ప్రాధాన్యతను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతే ధ్యేయంగా మెరుగైన పోలీసింగ్ చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ అధికారి కూడా 100 శాతం తమ బాధ్యతను నిబద్ధత, క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. సిబ్బందిని కేవలం ఒకే పనికి పరిమితం చేయొద్దని, అన్ని విభాగాల్లోనూ ప్రావీణ్యం సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు వృత్తిని, ఉద్యోగాన్ని ప్రేమిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని వివరించారు. తమ పరిధిలో జరిగే విషయాలకు ఎస్‌హెచ్‌వోలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గతంలో కొన్ని కేసుల్లో నిరక్ష్యం వహించినట్లు దృష్టికి వచ్చిందని, ఆయా కేసులను మళ్లీ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు."పోలీసింగ్ జాబ్ అనేది అనేక సవాళ్లతో కూడుకుని ఉంటుంది, వాటన్నింటిని అధిగమిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ ముందుకు వెళ్లాలి. అన్ని కేసులను రోటిన్ గా తీసుకోవద్దు. ప్రతి చిన్న నేరాన్ని కూడా సమగ్రంగా దర్యాప్తు చేయాలి. చిన్న చిన్న నేరాలకు చెక్ పెట్టకుంటే.. భవిష్యత్‌లో అది పెద్ద నేరానికి దారి తీసే ప్రమాదం ఉంటుంది. ప్రతి కేసును సాంకేతికంగా అన్ని కోణాల్లో విశ్లేషణ చేయాలి." అని సజ్జనర్ అన్నారు. దర్యాప్తును వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతికత ఏఐ వినియోగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ పోలీసులకు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందని, దానిని మరింత ఉన్నత స్థాయికి తీసు కెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు సీపీ (క్రైమ్స్) ఎం. శ్రీనివాస్, జాయింట్ సీపీ(లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ (అడ్మిన్) జె. పరిమళ హానా నూతన్, డీసీపీ(డీడీ) ఎన్. శ్వేత, డీసీపీ (స్పెషల్ బ్రాంచ్) కె. అపూర్వా రావుతో పాటు అన్ని జోన్ల డీసీపీలు పాల్గొన్నారు.

నిరుద్యోగులను బిఆర్ఎస్ గాలికి వదిలేసింది
: మంత్రి శ్రీధర్‌బాబు

ప్రచారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు

జూబ్లీహిల్స్, నవంబరు 5, ప్రభాతవార్తః
తొమ్మిదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం ఎల్లారెడ్డిగూడ, కమలాపురి కాలనీ, తవక్కల్ నగర్, అలీనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, అలాగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇచ్చే హామీలను సైతం ఖచ్చితంగా నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్తుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పదేళ్లుగా సరైన అభివృద్ధికి నోచుకోలేక వెనుకబడిపోయిందన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు సైతం ఇక్కడ సరిగా లేవన్నారు. కాంగ్రెస్ గెలుపుతో ఈ సమస్యలన్నింటికి పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజలు అభివృద్ధి చేస్తున్న పార్టీకి అండగా నిలవాలని, విజ్ఞతతో ఓటు వేసి కాంగ్రెస్‌కు అపూర్వ విజయం అందించాలన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ పార్టీపై అనవసరంగా దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రజలు వీటిని నమ్మవద్దని కోరారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజలు మరోసారి అండగా నిలవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లోని కృష్ణనగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రచారం నిర్వహించారు.కృష్ణనగర్, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, శివసేనారెడ్డి పాల్గొన్నారు.

హైడ్రా పనితీరు పట్ల వేంకటేశ్వర కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం

హైడ్రా పనితీరు పట్ల ఆనందను వ్యక్తం చేస్తూ మొబైల్ టార్చ్ లైట్‌లు వేసి కృతజ్ఞతలు తెలుపుతున్న మణికొండలోని వేంకటేశ్వర కాలనీ ప్రజల దృశ్యం.

నార్సింగి, నవంబర్ 5 ప్రభాతవార్త :
మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వేంకటేశ్వర కాలనీ ప్రజలు హైడ్రా పనితీరు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం సాయంత్రం మొబైల్ టార్చ్ లైట్లు వేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వేంకటేశ్వర కాలనీ-వైఎస్సార్ కాలనీల మధ్య 30.ఏళ్ల నుంచి మూసివేయ బడ్డ 60.ఫీట్ల రోడ్డును తిరిగి పునరుద్దరించడంలో హైడ్రా పోషించిన పాత్ర అమోమైందన్నారు. కేవలం హైడ్రా చర్యల వల్లనే ఈ రోడ్డు తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని, ఇది ఎంతో సంతోషను కలిగించే అంశమన్నారు. కాలనీలో ఉన్న 13,335 చదరపు గజాల ఓపెన్ స్పేస్‌లో ఇప్పటికే 1600. చదరపు గజాల పార్కు భూమిని హైనరడా అధికారులు రక్షించారని వివరించారు. హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఆయన సిబ్బందికి వేంకటేశ్వర కాలనీ ప్రజలందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని అధ్యక్షులు ఉపేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ఇషాక్, శివశంకర్, లక్ష్మణ్, చంనరదమౌళి, విశ్వనాథ్‌రెడ్డి, నర్సిహ్మారెడ్డి, కోటేశ్వరరావ్, చందు, శేషు, జగదీష్, శంషాద్, నాగరాజు, సుబ్బారావ్, సుజాత, సీతక్క, ప్రత్యూష, రాజీ, లావణ్య, మాధురి, ప్రిజాత, సుప్రియ, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో ప్రతిభచాటుకున్న నగర క్రీడాకారులు

బ్యాడ్మింటన్‌లో మెయిన్‌డ్రాకు అర్హత సాధించిన చిన్నారులు కృషికారెడ్డి, ధృవాంశ్‌రెడ్డిలతో కోచ్ ఎం.వేణు

నాంపల్లి, నవంబరు 5 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ టోర్నమెంటులో హైదరాబాద్ నగరానికి చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు. బాలికల సింగిల్స్ విభాగంలో కృషికారెడ్డి మెయిన్‌డ్రాకు అర్హత సాధించగా, బాలుర సింగిల్స్ విభాగంలో ధృవాంశ్‌రెడ్డి అద్భుత ఆటతీరును ప్రదర్శించి అందరి ప్రశంసలందుకున్నాడు. ఈమేరకు బుధవారం క్రీడాకారులను మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం కోచ్ ముప్పాల వేణు మాట్లాడుతూ పిల్లల్లో క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్ష, క్రీడాస్ఫూర్తి ఉన్నప్పుడు వారి క్రీడాప్రయాణం నిరాటంకంగా ముందుకు సాగుతుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయస్థాయిల్లో చిన్నారులు రాణించాలని రాష్ట్ర, నగరానికి పేరుప్రఖ్యాతి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించి శుభాభినందనలు తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవాదృక్పథంతో మంచి క్రీడాకారులను దేశానికి అందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్,నవంబరు 5 ప్రభాతవార్త తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా హైదరాబాద్ పాతబస్తీ దూద్‌బౌలి ప్రాంతానికి చెందిన బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ నియమితులయ్యారు.కమిటీ కన్వీనర్‌గా (టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్) పొన్నం అశోక్ గౌడ్,టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటి సభ్యులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎస్.జగదీశ్వరరావు, న్యాయవాది నరేందర్ తన్నీర్,మాజీ కార్పొరేటర్ మహ్మద్ వాజిద్ హుస్సేన్,న్యాయవాది శశిభూషణ్ కచే,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎ.సధాలక్ష్మీ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, న్యాయవాది గోపిశెట్టి రాఘవేందర్,న్యాయవాది ఎన్.అచ్యుత యాదవ్, ఓఎస్‌పి టిపిసిసి బైకిని లింగం యాదవ్,జూలూరి ధనలక్ష్మీ,రేవతి గౌడ్‌లను టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ ఎం.మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారని రాజేష్ కుమార్ తెలిపారు.టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు పులిపాటి రాజేష్ కుమార్ ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ,కాంగ్రెస్ అగ్రనేత,ఎంపి రాహుల్ గాంధీ,ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఎఐసిసి ఇంఛార్జి తెలంగాణ మీనాక్షి నటరాజన్,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ ఎం.మహేష్ కుమార్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.కాగా ఇంత వరకు టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటి కన్వీనర్‌గా పులిపాటి రాజేష్ కుమార్ బాధ్యతలు నిర్వహించారు.టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటి చైర్మన్‌గా నియమితులైన పులిపాటి రాజేష్ కుమార్‌ను పాతబస్తీకి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రత్యేక ఫోటో ప్రదర్శన

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ప్రాంచీస్

చార్మినార్,నవంబరు 5 ప్రభాతవార్త : గురునానక్ దేవ్ జీ జయంతి సందర్భంగా సాలార్‌జంగ్ మ్యూజియంలో బుధవారం ప్రత్యేక ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు.సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ప్రాంచీస్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రత్యేక ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా మ్యూజియం డైరెక్టర్ ప్రియాంక మేరీ ప్రాంచీస్ మాట్లాడుతూ ప్రదర్శనలోని చిత్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు.జంట నగరాలలోని గురుద్వారాలతో పాటు గురునానక్ దేవ్‌జీకి సంబంధించిన 75 అరుదైన చిత్రాలను ఈ ప్రత్యేక ఫోటో ప్రదర్శనలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మ్యూజియం కీపర్ నాయక్,సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ,సృష్టి ఫౌండేషన్ చైర్మన్ రమేష్ కుమార్,సిక్ హెరిటేజ్ ఫౌండేషన్ కన్వీనర్ సజ్జన్‌సింగ్,హైదరాబాద్ ఇంటాక్ చైర్మన్ అనురాధరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

,శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో నిర్వహించిన చండీ హోమం.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో

బేగంపేట నవంబరు 5,ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారి ఆలయానికి తరలి వచ్చారు.ఈ సందర్భంగా చండీ హోమం నిర్వహించారు.ఈ హోమంలో 300మంది భక్తులు పాల్గొన్నారు.ఈ హోమంలో సహాయ కమీషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు.పౌర్ణమి సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో సహాయ కమీషనర్ ,కార్యనిర్వహణాధికారి మనోహర్ రెడ్డి ,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.

శ్రీ జగదాంబికా మహంకాళి ఆలయంలో..

మెహిదీపట్నం, నవంబర్ 05, ప్రభాతవార్త : గోల్కొండ శ్రీ జగదాంబికా మహంకాళి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్తీక దీపాలను వెలిగించారు. ప్రత్యేక పూజల్లో దేవాలయ కార్య నిర్వహణ అధికారి సి.వసంత, పూజారులు సర్వేశ్ చారి, సురేష్ చారి, ఆలయ వృత్తి పనివార్ల సంఘం అధ్యక్షులు తంగడపల్లి శివశంకర్, సంఘం సలహాదారులు బొమ్మల సాయిబాబా, బోల్లం నవీన్ భక్తులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

చిక్కడపల్లి నవంబర్ 5 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నిర్వహించిన ..మహాదేవుని రుద్రాభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయం చైర్మన్ మరిశెట్టి నరసింగ రావు, ఈఓ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, అర్చకులు భవాని,ఆలయ కమిటీ సభ్యులు నవీన్, వేణు, నరసింహా రెడ్డి,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

జంగల్ విభోభా దేవాలయంలో

బేగంబజార్,నవంబర్ 5 ప్రభాతవార్త: కార్తీక మాసాన్ని పుర స్కరించుకుని జంగల్ విభోభా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్య క్రమాలను నిర్వహించారు. ప్రతి యేటా మాదిరిగానే ఈ యేడు కూడ సోమవారం ఆలయం వద్ద 108 సార్వజనిక సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతకథ భక్తి శ్రద్దలతో నిర్వహించారు.పూజలకు ఆలయ కమిటి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ విఠలేశ్వర బాల భక్తసమాజ్ చైర్మన్ కార్పొరేటర్ గొంది శంకర్‌యాదవ్,అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్, ఆలయ పూజారి రాజుమహారాజ్,ప్రధాన కార్యదర్శి పి.మానిక్‌రావు,వి.పాండుయాదవ్,బోయిని వెంకటేష్ యాదవ్‌ల తోపాటు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.కాగా కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలను చేశారు.గోషామహల్ నియోజకవర్గంలోనిబేగంబజార్,కోల్సా వాడి,చుడీబజార్,గోషామహల్,ముస్లీంజంగ్ పూల్ తదితర ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో ప్రత్యేక పూజలను చేశారు.ఆలయాలను విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా ఆలకరించారు.

చిలకలగూడలో

జగదాంబికా మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

కటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం మహోత్సవాలను కనుల పండుగ నిర్వహించారు ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి శ్రీనాథ్ గౌడ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు తీర్థ ప్రసాదాలను అందించారు

ఆంజనేయ స్వామి దేవాలయంలో...

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో నిండిపోయింది. బుధవారం వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, ఆకాశ దీపోత్సవ వేడుకను కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయం చైర్మన్ జానకి సుధాకర్ ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం ముఖ్య అర్చక బుగ్గా లక్ష్మీపతి శర్మ, అర్చకులుకందాళ వేంకటాద్రి, ఆలయ కమిటీ సభ్యులు జి. పద్మావతి, నిర్మల, ముక్కా రామకృష్ణ, గండి హరీష్, నెల్లి శ్యామ్ కుమార్ ముదిరాజ్, సిర్ల నీతా రాణి, ఎం. లక్ష్మీనారాయణ రావు, కంది సుబ్బారావు, అముర బాలకుమార్, దాసరి నవీన్ ప్రసాద్, శిశు కుమార్, కొత్తుల వెంకట ప్రతాప్ కుమార్, తెలగంశెట్టి లోకనాధ్. ఎ. వెంకట్రావు, మురికి గణేష్, ఎం.బి. రామకోటేశ్వరరావు, ఓరుగంటి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాలను నిర్వహించిన దృశ్యం

వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించిన దృశ్యం

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

లక్ష్మి గణపతి దేవాలయంలో

ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని లక్ష్మి గణపతి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన ..మహాదేవుని రుద్రాభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయం చైర్మన్ మరిశెట్టి నరసింగ రావు, ఈఓ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, అర్చకులు భవాని,ఆలయ కమిటీ సభ్యులు నవీన్, వేణు, నరసింహా రెడ్డి,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

జంగల్ విభోభా దేవాలయంలో

బేగంబజార్,నవంబర్ 5 ప్రభాతవార్త: కార్తీక మాసాన్ని పుర స్కరించుకుని జంగల్ విభోభా దేవాలయంలో ప్రత్యేక పూజ కార్య క్రమాలను నిర్వహించారు. ప్రతి యేటా మాదిరిగానే ఈ యేడు కూడ సోమవారం ఆలయం వద్ద 108 సార్వజనిక సామూహిక శ్రీసత్యనారాయణ స్వామి వ్రతకథ భక్తి శ్రద్దలతో నిర్వహించారు.పూజలకు ఆలయ కమిటి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ విఠలేశ్వర బాల భక్తసమాజ్ చైర్మన్ కార్పొరేటర్ గొంది శంకర్‌యాదవ్,అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్, ఆలయ పూజారి రాజుమహారాజ్,ప్రధాన కార్యదర్శి పి.మానిక్‌రావు,వి.పాండుయాదవ్,బోయిని వెంకటేష్ యాదవ్‌ల తోపాటు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.కాగా కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలను చేశారు.గోషామహల్ నియోజకవర్గంలోనిబేగంబజార్,కోల్సా వాడి,చుడీబజార్,గోషామహల్,ముస్లీంజంగ్ పూల్ తదితర ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో ప్రత్యేక పూజలను చేశారు.ఆలయాలను విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా ఆలకరించారు.

చిలకలగూడలో

సికింద్రాబాద్, నవంబర్ 5 ప్రభాతవార్తఃి కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకుని చిలకలగూడలోని పలు ప్రాంతాల్లో కార్తీకశోభ సంతరించుకుంది. శైవక్షేత్రాలు, ఆలయాల వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీనివాసనగర్‌లోని శ్రీగిరి పద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి ఆలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు, లక్షదీపోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఈఒ రాజేష్‌కుమార్, కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్,తమ్మనవేణుగోపాలరావులు తెలిపారు.

సికింద్రాబాద్,బేగంపేట పరిధిలో...

కార్తీక పౌర్ణమి సందర్భంగా సికింద్రాబాద్,బేగంపేట పరిధిలోని ఆలయాలు కార్తీక శోభను సంతరించుకున్నాయి. శివోహం అంటూ భక్తుల నామస్మరణతో మార్మోగాయి. 365వ తత్తులతో దీపారాధనలు చేసి భక్తులు పారవశ్యం పొందారు. రుద్రాభిషేకాలు,రుద్రపూజ,లక్ష బిల్వదళ పూజలు, లక్షవత్రి పూజ,అమ్మ వారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహించారు. ఎస్పీరోడ్డులోని శ్రీవీరహనుమాన్ ఆలయం, ప్రకాశంనగర్‌లోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం,సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో శ్రీమహాకాళేశ్వరస్వామి ,శ్యాంలాల్ బిల్డింగ్‌లోని శ్రీహనుమాన్ దేవాలయాలు భక్తులతో కిట కిట లాడాయి.ఎస్పీరోడ్డు శ్రీవీరహనుమాన్ ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.పీజీ రోడ్డు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వంక మామిడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాన్ని వితరణ చేసారు.ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.పూజా కార్యక్రమంలో సీ.బద్రీనాధాచార్యులు పాల్గొన్నారు.

రూ.500.కోట్ల ఆస్థులు కాపాడిన హైడ్రాకు కృతజ్ఞతలు

- మణికొండ ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు వంశీ

మణికొండ మర్రిచెట్టు వద్ద ప్రభుత్వ ఆస్థులు కాపాడిన హైడ్రాకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ సభ్యుల దృశ్యం.

నార్సింగి, నవంబర్ 5 ప్రభాతవార్త : ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలను కాపాడడంలో హైడ్రా చేస్తున్న కృషి అమోఘమని, మణికొండ పరిసర ప్రాంతాలలోనే హైడ్రా రూ.500.కోట్ల విలువైన భూములు రక్షించిందని ఆల్ కాలనీస్ ఫెడ్రేషన్ అధ్యక్షులు అర్వపల్లి వంశీ పేర్కొన్నారు. బుధవారం మణికొండ మర్రిచెట్టు కూడలి వద్ద ఆల్ కాలనీస్ ఆధ్వర్యంలో హైడ్రాకు కృతజ్ఞతలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకొని, హైడ్రా పనితీరు భేష్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ మణికొండ ప్రాంతంలో ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో హైడ్రా కమీషనర్ రంగనాథ్, సిఐ రాజశేఖర్‌లు అంకిత భావంతో పని చేశారన్నారు. తిరుమలహిల్స్ కాలనీలో రూ.25.కోట్ల విలువ చేసే 6054.చదరపు గజాల పార్కును కబ్జా చెర నుంచి విడిపించారని అలాగే వెస్టర్న్ ప్లాజా వద్ద 1.5 ఎకరాల స్థలం, నెక్‌నాంపూర్ వద్ద 3.5ఎకరాల బఫర్‌జోన్ భూమిని హైడ్రా అధికారులు కాపాడారని వివరించారు. సరైన ఆధారాలు తీసుకొని వెళ్లి హైడ్రాకు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపించి ప్రభుత్వ భూములను పరిరక్షిస్తున్నారని పేర్కొన్నారు. పండెన్‌వాగు, బూల్కాపూర్ నాలాలను పరిరక్షించడంలో హైడ్రా మద్దతును స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.అవినాశ్, భరత్ కుమార్ యాదవ్, శ్రీనివాస్‌రావ్, రంగనాచారి, సౌజన్య, రాజశేఖర్, సింహ రాజారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాబురావ్, కృష్ణ కుమార్, రామయ్య, వెంకటేశ్వరరావ్, శంకర్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా రంగంలో ఆంధ్ర, తెలంగాణ విభజన జరగాలి : తెలంగాణ సినిమా వేదిక

హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:
గత ప్రభుత్వంలోనే కాదు ఈ ప్రభుత్వంలో కూడా తెలంగాణ ఆర్టిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ సినిమా వేదిక ఆవేదన వ్యక్తం చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సినిమా వేదిక అధ్యక్షుడు లారా, కె వి రావు, మోహన్ బైరాగి తదితరులు మాట్లాడారు. ముఖ్య మంత్రి స్థానంలో ఉండి చిత్రపురిలో అవినీతికి పాల్పడిన వారితో సన్మానం చేయించుకోవటం ఎంతవరకు సమంజసం అన్నారు. చిత్రపురిలో ఫ్లాట్లన్ని తెలంగాణ వారికి కాకుండా మొత్తం ఆంధ్ర వారికే దక్కాయన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అత్యధికంగా ఉన్న తెలంగాణ సినిమా ఆర్టిస్టు లను అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి మోసం చేస్తుందని, తెలంగాణ సినిమా రంగాన్ని అభివృద్ధి పరచాలంటే తెలంగాణ వారితో చర్చించాలి కానీ ఆంధ్ర వారితో చర్చించడం ఏంటి అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అమీర్ పేట్‌లో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని పెడతానని అది అడ్డుకుంటే మూసిలో పడుకోబెట్టి తొక్కుతా అంటూ ముఖ్యమంత్రి మాట్లాడటం బాధాకరం అన్నారు. అసలు ముఖ్యమంత్రి ఆంధ్ర ముఖ్యమంత్రా లేక తెలంగాణ ముఖ్యమంత్రా అని ప్రశ్నించారు. తెలంగాణ నుండి సినీ రంగంలో కృషి చేసిన మహనీయుల విగ్రహాలు ప్రతిష్టించాలని అన్నారు. తెలంగాణ భూములు తీసుకొని ఆంధ్ర వాళ్ళు వ్యాపారాలు చేస్తున్నారని, తెలంగాణ సినీ రంగం పై ఆంధ్ర ఆధిపత్యం ఇంకా పోలేదని, వారి దోపిడీ కొనసాగుతుందని తెలిపారు.ఇకనైనా సినిమా రంగంలో ఆంధ్ర, తెలంగాణ విభజన జరగాలని, షాడో మినిస్టర్ లను కట్టడి చెయ్యాలని,పైడి జయరాజ్ ఫిల్మ్ యాక్టింగ్ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పలువురు తెలంగాణ సినిమా ఆర్టిస్టులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న లారా కెవిరారావు, మోహన్ బైరాగి తదితరులు

రుణమాఫీ, చేనేత సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చిక్కడపల్లి నవంబర్ 5(ప్రభాతవార్త): రుణమాఫీ, చేనేత సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 2025 నవంబర్ 20 వ తేదీన కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని మాజీ శాసన మండలి సభ్యుడు చెరుపల్లి సీతారాములు విజ్ఞప్తి చేశారు. బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో నవంబరు 20 న నిర్వహించ తల పెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఋణమాఫీ ప్రకటించి సంవత్సరం దాటినా కానీ అమలు కాలేదని, 12 సంవత్సరంల నుండి ఎన్నికలు లేకుండా ఉన్న సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, సహకార సంఘాల ఎన్నికలు జరిగి సంఘాలు చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుంది. సంఘాల క్యాష్ క్రెడిట్ లోను రద్దు చేయాలని, నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలని కోరారు. ఏళ్ల కొద్దిగా సహకార సంఘాలను 51 జీవో విచారణ పేరుతో వేదిస్తున్నారు. సక్రమంగా ఉన్నవా లేవా తేల్చాలని, చేనేత పథకాలు విషయంలో ఎలాంటి కోర్రీలు పెట్టకుండా చేనేత కార్మికులను కార్యాలయం చుట్టూ తిప్పకుండా అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. పవర్ లూమ్ రంగం పోటీకి తట్టుకునే విధంగా చేనేతకు సబ్సిడీలు ఇచ్చి చేనేత నుఆదుకోవాలి. ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వం జీయస్ టి రద్దు చేయక పొతే రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు. హామీ అమలు చేయాలి. కేంద్రం రద్దు చేసిన సంక్షేమ పథకాలు రద్దు చేసింది. వాటిని తిరిగి పునరుద్దరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలి. అని అన్నారు. సిరిసిల్ల లో వర్క్ టూ ఓనర్ పథకం పూర్తి చేసి పవర్ లూమ్ కార్మికులకు అందించాలి. ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న పవర్ లూమ్ కార్మికులకు, అనుబంధ కార్మికులకు యారన్ సబ్సిడీ అందించాలి. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనం శాంతి కుమార్, గంజి మురళి ధర్, గీత కార్మిక సంఘం అధ్యక్షులు రమణ, మత్స్య కారుల సంఘం అధ్యక్షులు లేల్లెల బాలకృష్ణ, కార్యదర్శి ముషం నరహరి, రంగారెడ్డి జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరుకు స్వామి, రాజోలి చేనేత కార్మికులు అబ్దుల్ వాహిద్, షేక్ షావలి గారలు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, చిత్రంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు వనం శాంతి కుమార్ తదితరులు

ఎర్రబోడలో రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్

-కారు అద్దాలు ధ్వంసం చేసిన గంజాయి బ్యాచ్

-ఫిర్యాదు చేస్తేనే వస్తామని పోలీసులు వింత సమాధానం

అత్తాపూర్ నవంబరు 5, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రబోడలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. ఎర్రబోడ లో గుడి మెట్ల మీద బుధవారం తెల్లవారుజాము వరకు కూర్చొని కొందరు గంజాయి సేవించారు. ఆ తర్వాత మద్యం తాగిన పలువురు యువకులు. మద్యం మత్తులో ఒక కారు అద్దాలు ధ్

కార్తీక పౌర్ణమి,గురు నానక్ జయంతి వేడుకల్లో కోట నీలిమ

గురు నానక్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన కోట నీలిమా

సంజీవరెడ్డి నగర్,5 ప్రభాతవార్త:
అమీర్‌పేట డివిజన్‌లోని కనకదుర్గ,హన్‌మాన్,బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ,సాయిబాబా గురు ద్వారా ఆలయాల్లో పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కోట నీలిమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి,గురు నానక్ జయంతిని పురస్కరించుకొని ఆయా ఆలయాలను సందర్శించి దీపారాధన చేసిన తర్వాత నీలకంఠుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి పరమ పవిత్రమైందన్నారు. ప్రజలందరి జీవితాల్లో సరి కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా గురు ద్వారలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి సిక్కు మత వ్యవస్థాపకులు, న్యాయం, మతం, కరుణకు ప్రతీక అయిన ప్రథమ గురువు గురునానక్‌దేవ్‌జీ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆల్విన్ కాలనీలో శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం

కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న క్రిస్టియన్ సోదరుల

కూకట్‌పల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త :
అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లోని అపోస్టోలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై సభలో ప్రసంగించారు. క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరిని ఒకే వేదికమీద కలవడం ఆనందంగా ఉందని అన్నారు. విచ్చేసిన పాస్టర్లకు, సమావేశాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోశెట్టి గౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, పాస్టర్స్ శామ్యూల్ కోకిల, ఆర్.డి ప్రసాద్, టి.ఆర్.రాజు, ఎమ్. సత్యరాజు, నాగభూషణం, దేవదాస్, శామ్యూల్, ముకేశ్, కమలాకర్, జెర్మయ్య, నూతనబాబు, జాన్ ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సంఘం వనభోజనాలకు ఆహ్వానం

బండి రమేష్‌ను ఆహ్వానిస్తున్న కమ్మ సంఘం నాయకులు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 5, ప్రభాతవార్త :
కెపిహెచ్‌బి కాలనీ కమ్మ సంఘం ఆహ్వాన కమిటీ వారి ఆధ్వర్యంలో వనభోజనాలకు హాజరు కావలసిందిగా పలువురు కమ్మ సంఘం నాయకులను ఆహ్వానించారు. కూకట్‌పల్లి ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు కమ్మ సంఘాలకు కన్వీనర్ అయినా బండి రమేష్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరావు, బిక్కసారి నాగేశ్వర్, సంఘ సభ్యులు ఏ.ఎం.సి డాక్టర్ మధు, పిన్నమనేని రాధాకృష్ణ, నిమ్మగడ్డ తిలక్, కిలారి శ్రీనివాస్ బాబు, గాదెల అనిల్ కుమార్, వేజెండ్ల కిషోర్, కందుల సందీప్ కలిసి డివిజన్లో జరగబోయే వనభోజనం మహోత్సవముకు ఆహ్వానించారు.

హరీష్‌రావ్‌ను పరామర్శించిన కంటోన్మెంట్ బోర్డు మాజీ విపి. జెఎంఆర్



తన్నీరు సత్య నారాయణ రావుకు నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ వి.పి.జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,నవంబర్ 5 ప్రభాతవార్త: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరిశ్ రావ్ తండ్రి ఇటీవల మృతి చెందిన సందర్భంగా బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, శ్యామ్ కుమార్, లోకనాధంలు కలిసి సత్య నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి హరిశ్‌రావ్ ను పరామర్శించారు.

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం హుండీల లెక్కింపు

బేగంపేట నవంబరు 5,ప్రభాతవార్త
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయం లో నేడు హుండీలు లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి తెలియజేసారు.హుండీలను దేవాదాయ శాఖ అధికారులు,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్,భక్తుల సమక్షంలో విప్పడం జరుగుతుందని ఈ ఓ తెలియజేసారు.

శివరాంపల్లిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

అత్తాపూర్ నవంబరు 5, ప్రభాతవార్త : కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి పరిధిలోని హనుమాన్ దేవాలయం భక్తులతో కిటకిటలాడాయి.తెల్లవారుజామున నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరి కీర్తి శివరామ ప్రసాద్ శర్మ విలేకరులతో మాట్లాడుతూ 2002 సంవత్సరంలో పూర్వం నుంచి పురాతనమైనది ఆంజనేయ స్వామి ఇక్కడ విరజిల్లుతున్నారని చెప్పుకొచ్చారు. శిథిలావస్థలో ఉన్న గుడిని గ్రామ పెద్దలు ప్రజా పొదుపు సంఘం ప్రజలు కలిసి పున ర్మించారు.రాజేంద్రనగర్ సర్కిల్ లోని మొట్టమొదటిగా అయ్యప్ప స్వామి గుడి ప్రతిష్టాపన ఈ ప్రాంతంలోనే జరిగిందని అందువలన ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ఇక్కడ అయ్యప్ప మాల ధరిస్తారని చెప్పుకొచ్చారు.. ఈరోజు హ నుమాన్ ఆల యంలో చిన్నారులు భరత నాట్యం చేస్తూ వచ్చిన భక్తుల ను సంతోషప రుచుతూ అలాగే మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రేషన్ షాపులో బియ్యాన్ని బొక్కుతున్న డీలర్...

ప్రశ్నించిన వినియోగదారుడుపై తిరుగుబాటు...

వినియోగదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న డీలర్

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 5, ప్రభాతవార్త :
కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో రేషన్ డీలర్ నిర్వాకంతో రేషన్ వినియోగదారులు తక్కువ బియ్యాన్ని తీసుకోవలసిన పరిస్థితి నెలకొంది. వినియోగదారులకు ఇవ్వాల్సిన బియ్యంలో కొలతలు తేడా చూపిస్తూ బియ్యాన్ని బుక్కుతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని అస్‌బెస్టాస్ కాలనీలో గల రేషన్ షాపు ఎస్‌పిఎస్ నెంబర్ 3384091 గల రేషన్ షాపులో సదరు డీలర్ అప్పనంగా బియ్యాన్ని కొలతల్లో తేడా చూపిస్తున్నాడు. మంగళవారం స్థానికంగా ఉన్న ఓ వినియోగదారుడు ఇదే రేషన్ షాపులో 24 కిలోల బియ్యాన్ని తీసుకున్నాడు. మరోచోటికి వెళ్లి తూకం వేస్తే 22 కిలోలు మాత్రమే చూపెట్టడంతో నివ్వెరపోయాడు. ఇదేమిటని ఎఫ్‌పిఎస్

చౌక ధరల దుకాణం నంబర్

నెంబర్ 3384091 షాపు నిర్వాహకుల్ని అడిగితే నేను ఇలాగే పోస్తా ఎవరికి చెప్తారో చెప్పుకోండి అని నిరక్ష్యంగా సమాధానం ఇవ్వడం వల్ల ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పంపించే క్వింటాల్ బియ్యంలో తక్కువ వస్తున్నాయని అందుకే తాను కూడా రెండు కిలోల వరకు తక్కువగా ఇస్తున్నట్లు చెప్పాడు. దీంతో సదరు వ్యక్తి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం పగడ్బందీగా చౌక ధరల దుకాణం ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుంటే కొందరు రేషన్ షాప్ నిర్వాహకులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ బియ్యం సైతం బుక్కుతూ బలుస్తుండడం పరిపాటిగా మారిపోయిందని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇలాంటి డీలర్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రిజర్వేషన్‌లు పెంచకుండా ఎన్నికలకు వెళ్లితే బిసిల గర్జన సభలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

సైఫాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త: బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కుదింపుతో ఎన్నికలకు వెళితే ప్రత్యక్ష దోషిగా సిఎం రేవంత్‌రెడ్డి, ప్రైవేటు బిల్లుకు పోకుండా జాతీయ స్థాయిలో మద్దతు ఇవ్వని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని పరోక్ష ద్రోహులుగా ప్రకటించి 'రేవంత్‌రెడ్డి హాటావో' అనే నినాదంతో ఉద్యమం చేపడతామని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం హెచ్చరించింది. బిసి గర్జన పేరిట రాష్ట్ర వ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహిస్తామని, ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీన గద్వాల్, 22న నిజామాబాద్, 27న సూర్యాపేట, 30న మహబూబ్‌నగర్‌లో పెద్ద ఎత్తున బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఎన్నికల తరువాత కోర్టు తీర్పులను సాకుగా చూపించి 42 శాతం రిజర్వేషన్‌లు లేకుండా కేవలం 22 శాతంతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళెందుకు సిద్ధంగా ఉందని ఆరోపించారు. బిసిల రిజర్వేషన్‌లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అవగాహనతో కుట్రతో పనిచేస్తున్నాయని, అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం ద్వారా సాధ్యమయ్యే ఈ అంశాన్ని దానిపైన గురిపెట్టకుండా జిఓల ద్వారా పెంపు అనే అంశం ప్రదానంగా ఫోకస్ చేయించి, కేంద్రాన్ని బాధ్యత నుంచి తప్పించిందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళితే రేవంత్‌రెడ్డి ప్రధానంగా బాధ్యత వహించవలిసి ఉంటుందని, అలాగే రాహుల్‌గాంధీని కూడా పరోక్ష బాధ్యులుగా ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి నేతలు శ్రీనివాస్ యాదవ్, సి.హెచ్.బాలకృష్ణ, మల్లం రమేష్, పద్మారావు, సతీష్, నల్లు నరేష్, కృష్ణచైతన్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

చీరె కుటుంబం ఆధ్వర్యంలో అన్నదానం

హైదర్ బస్తీ సత్యనారాయణ స్వామి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న కార్పొరేటర్ చీరె.

బేగంపేట నవంబరు 5,ప్రభాతవార్త
కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం రాంగోపాలోపేట డివిజన్ పరిధిలోని హైదర్ బస్తీలో రాంగోపాలోపేట కార్పొరేటర్ చీరె సుచిత్రా,శ్రీకాంత్ (చీరెకుటుంబం) ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి ఆలయంలో అన్నదానం నిర్వహించారు. 2008 నుంచి చీరె కుటుంబం ఆధ్వర్యంలో ఈ ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు కార్పొరేటర్ చీరె సుచిత్ర,సత్యనారాయణ(శ్రీకాంత్)దంపతులు అన్నదానం చేసారు.

శివాలయాలలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

యాకుత్‌పుర,నవంబరు 5 ప్రభాతవార్త : కార్తీక పౌర్ణమి సందర్భంగా పాతబస్తీలోని దేవాలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిసి పోయాయి.షక్కర్‌గంజ్‌లోని శ్రీ వీర్ హనుమాన్ ఆలయంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్,పాతబస్తీ ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ జి.రాఘవేందర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్,సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.కాగా చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం,శివ మందిరం,తాడ్‌బన్ శ్రీ హనుమాన్ మందిరం,దూద్‌బౌలి శివమందిరంతో పాటు పలు దేవాలయాలలో బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీతారామ్‌పుర్‌లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

బోయిన్‌పల్లిలో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,నవంబర్ 5 ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం 6వ వార్డులోని సీతీరాంపుర్‌లోని శివ పంచాయతన హన్‌మాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన(ప్రతాప్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు సాయిబాబా యాదవ్ పాల్గొన్నారు.

కరాటె అథ్లెట్ సబమహీన్‌కు కెటిఆర్ ఆర్థిక సాయం

సబమహీన్‌ను అభినందిస్తున్న కెటిఆర్, తలసాని, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:
జాతీయ స్థాయిలో 18 టోర్నమెంట్లలో పోటీపడి పతకాలు సాధించిన హైదరాబాద్ యువ సంచలనం, కరాటె చాంపియన్ సబ మహీన్‌ను భారత రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. 12 ఏండ్ల సబ మహీన్ డిసెంబర్‌లో దుబాయ్ వేదికగా జరుగనున్న అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్స్ పోటీలకు అర్హత సాధించింది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు సబ మహీన్‌కు అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు సబ మహీన్‌ను అభినందించిన వారిలో ఉన్నారు.

వైభవోపేతంగా కామాక్షి సమేత ఏకామ్రానాధ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నవగ్రహా పునప్రతిష్టాపన

మానిఖ్యనగర్‌లో శ్రీ ఏకాంమ్రనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, కాలనీ సంక్షేమసంఘ అధ్యక్షులు బి.మహేశ్, రాజేశ్, ఖలీల్ తదితరులు.

కుత్బుల్లాపూర్, నవంబరు 5 ప్రభాతవార్త
కుత్బుల్లాపూర్ డివిజన్ మానిఖ్యనగర్‌లో వెలసిన 'శ్రీ కామాక్షిసమేత ఏకామ్రనాధ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నవగ్రహా పునప్రతిష్టాపన' బుధవారం వైభవోపేతంగా నిర్వహించారు. సంక్షేమ సంఘ అధ్యక్షులు బి. మహేష్, వర్కింగ్ ప్రసిడెంట్ రాజేష్, ఖలీల్‌లతోపాటు సంక్షేమ సంఘ ప్రతినిధులు , మహిళలు వందలాదిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ అతి మహిమా న్వితమైన ఏకామ్రనాధస్వామి దివ్య ఆశీస్సులతో మానిఖ్యనగర్ దినదినాభివృద్ధిగా అభివృద్ధి చెందాలని కోరారు. మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ మానిఖ్యనగర్ సంక్షేమానికి, ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని కాలనీ వాసులకు హామీఇచ్చారు. భక్తిశ్రద్దలతో నవగ్రహా ప్రతిష్టాపనతో విఘ్నాలు తొలగి కాలనీ ప్రజలందరికీ సుఖశాంతులు చేకూరుతాయని వేదపండితులు పేర్కొన్నారు. మానిఖ్యనగర్ సంక్షేమ సంఘ ప్రతినిధులు, ప్రజలు శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, కె.ఎం.గౌరీష్‌లకు రుత్విక్కులు మహా పూర్ణకుంభముతో స్వాగతం పలికారు.

42శాతం బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

-బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న బి ఎల్ పి రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్

చిక్కడపల్లి నవంబర్ 5(ప్రభాతవార్త): బిసిలకు 42 విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు/బిఎల్పి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నవంబర్ 10న జిల్లా కలెక్టర్ ల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు పంపాలని నిర్ణయించినట్లు బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తెలిపారు.బుధవారం బి ఎల్ పి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ హైదరాబాద్ లో గల బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ 2025లో బిసి కులాల ప్రజలకు విద్య,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో42 రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో బిల్లులను ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ లకు పంపి7 నెలల అవుతున్న కేంద్ర ప్రభుత్వం వద్ద గత 7 నెలలుగా పెండింగ్ లోనే ఉన్నదన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లులను 9వ షెడ్యూల్ లో చేర్చుందకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్ పి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌లకు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని పంపాలని నిర్ణయించడం జరిగింది.రీజర్వేషన్ల బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

7వ తేదిన జాతీయ గీతం వందేమాతరం 150 యేళ్ల ఉత్సవాలు

నమావేశంలో మాట్లాడుతున్న గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు టి.ఉమామహేందర్,వందేమాతం జిల్లా కన్వీనర్ ఓంప్రకాష్‌బిస్వాల

గోషామహల్,నవంబర్ 5ప్రభాతవార్త: జాతీయ గీతం వందే మాతరం 150 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా గోల్కొండ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదిన ప్రగతిమహావిద్యాలయం,రాయల్ ప్లాజా చౌరస్తా,హన్‌మాన్ వ్యాయంశాల పాఠశాల వద్ద భారీ స్థాయిలోజాతీయ గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించనున్నట్లు గోల్కొండ బిజెపి జిల్లా అధ్యక్షులు టి.ఉమామహేందర్,గొల్కొండ జిల్లా జాతీయ గీతం వందేమాతరం కన్వీనర్ ఓంప్రకాష్‌బిస్వాలు తెలిపారు.గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా, బిజెపి నాయకులు వివేకానంద,నిర్మల్‌రాజ్, దీపక్‌కుమార్, జ్ఞానేశ్వర్ ,దేవరాజ్, సోలంకి, డేవిడ్ ,శ్రీకాంత్, కిషోర్, రాకేష్, రంజిత్,నితిన్ నంద్కార్,బండా కుమార్‌లతో కలిసి మాట్లాడుతూ వందే మాతరం జాతీయ గీతాన్ని నవంబర్ 7వతేది నుంచి వచ్చే సంవత్సరం నవంబర్ వరకు దేశ వ్యాప్తంగా 150 ప్రాంతాలల్లో భాగంగా గోషామహల్ నియోజకవర్గంలోని రాయల్ ప్లాజా చౌరస్తాలో వందలాది మంది విద్యార్థినీ,విద్యార్థులు,ప్రజలతో కలిసి వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులుకె. లక్ష్మన్, కార్పొరేటర్లు,గొల్కొండ జిల్లా బిజెపి నాయకులు,డివిజన్ల అధ్యక్షులు పాల్గొంటారన్నారు.8వతేదిన జాతీయ గీతం వందేమాతరంపై విద్యార్థులకు వక్తృత్వ పోటిలు, ఎస్‌రైటింగ్,చిత్రలేఖనం పోటిలను నిర్వహించడం జరుగుతుందన్నారు.సామాజిక మాధ్యమాల ద్వారా 30సెకండ్ల వీడియోలు, పత్రిక ముఖంగా వ్యాసాలు రాయడం,ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడంతోపాటు సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.జాతీయ గీతాన్ని కావాలనే కాంగ్రెస్ మరుగున పడేసిందన్నారు.అదే విధంగా మరుగున పర్చారో ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.కేంద్ర మంత్రి వర్గదేశ వ్యాప్తగా ఉత్సవాలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ గీతాన్ని1875లో బిక్కింగచంద్ర చటర్జీ సర్వపర్చారు.1896లో తొలిసారి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించినట్లు తెలిపారు.వందే మాతరంగీతం స్వదేశీ ఉద్యమంలో ప్రముఖ స్వాతంత్ర పోరాటంలో ముఖ్యపాత్ర పోషించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

48యేళ్ల కిన్నెర సాంస్కృతిక సేవలు అనితరసాధ్యం : డా. కె.వి.రమణాచారి

కిన్నెర వార్షికోత్సవాల ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న రమణాచారి, రఘురామ్, వెంకటరమణ, రాజు, రమేష్, కోటేశ్వరరావులు

రవీంద్రభారతి, నవంబరు 5 ప్రభాతవార్త :
1977లో ప్రారంభింపబడి 48యేళ్లుగా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో చేస్తున్న అద్వితీయ సేవలు ఎనలేనివి, అనిత రసాధ్యమైనవని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ప్రశంసించారు. కిన్నెర సంస్థ 48వ వార్షికోత్సవాన్ని వారం రోజుల పాటు ప్రతీరోజూ రాత్రి 5.30గంటల నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సందర్భంగా రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాయావినోదం, నాటకోత్సవాల ఆహ్వానపత్రికను సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సమన్వయకర్తలు చొక్కాపు వెంకటరమణ, జివిఎన్.రాజు, మల్లం రమేష్, రసరంజని రామకోటేశ్వరరావులతో కలిసి ఆవిష్కరించి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ నెల 7నుండి 9వరకు 3రోజులపాటు రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో మాయావినోదం శీర్షికన మ్యూజిక్-మిమిక్రీ-మైమ్ కళాప్రక్రియల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 64మంది కళాకారులతో ప్రదర్శనలు; 10నుండి 13వరకు నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో నాటకోత్సవాల శీర్షికన 4రోజుల పాటు రోజూ రెండు నాటకాలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. మాయావినోదంను బి.వి.పట్టాభిరామ్‌కు అంకితమిస్తున్నట్లు; నాటకోత్సవాల చివరిరోజు 13న డా. ఎఆర్.కృష్ణ జయంతిని పురస్కరించుకొని సుప్రసిద్ధ రంగస్థల కళాకారుడు డా. ఎ.ఆర్.కృష్ణ, రంగస్థల ప్రయోక్త దుగ్గిరాల సోమేశ్వరరావు పేరిట ఎ.ఆర్.కృష్ణ-దుగ్గిరాల స్మారక పురస్కారం డా. ఎస్.జె.భిక్షుకు బహూకరించనున్నట్లు డా. కె.వి.రమణాచారి విశదీకరించారు. మద్దాళి రఘురామ్ తమ కిన్నెర సంస్థ 47ఏళ్ల సాహితీ సాంస్కృతిక ప్రస్తానంలో కళాసేవ, కళాకారుల ప్రోత్సాహంలో నిర్వహించిన వందలాది వైవిధ్యకార్యక్రమాలను వివరించారు. అధికసంఖ్యలో కళాప్రియులు విచ్చేసి ఆయా ప్రదర్శనలను ఆస్వాదించి విజయవంతం చేయాలని రఘురామ్ కోరారు.

నేషనల్ పీపుల్స్ పార్టీ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్‌గా గవ్వల భరత్

భరత్‌కుమార్‌కు నియామకపత్రం అందజేస్తున్న జేమ్స్ నంగ్మా

హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:
నేషనల్ పీపుల్స్ పార్టీ రెండు రాష్ట్రాల కోఆర్డినేటర్‌గా నగరానికి చెందిన గవ్వల భరత్ నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేమ్స్ సంగ్మా చేతుల మీదుగా నియామక పత్రం

సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్

నేరెడ్‌మెట్, నవంబర్ 5,ప్రభాతవార్త

మల్కాజిగిరి నియోజకవర్గంలోని మల్కాజ్గిరి డివిజన్ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ శ్రవణ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కృపా కాంప్లెక్స్ ప్రాంతంలో సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.కృపా కాంప్లెక్స్ నుండి సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ వరకు జరగనున్న ఈ రహదారి పనులు పూర్తయితే ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, మల్కాజిగిరి సమగ్ర అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నానని,ప్రతి కాలనీ సమస్యను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నాం అని అన్నారు. సఫిలగూడ చెరువుతోపాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి కూడా వేగంగా కొనసాగుతోంది," అన్నారు.ప్రజల నిత్యజీవితానికి అవసరమైన మౌలిక సదుపాయాల మెరుగుదలే ప్రాధాన్యమని ఆయన తెలిపారు. ఈ పనులు సమయానికి పూర్తి అయ్యేలా పర్యవేక్షణ జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులు, స్థానిక కాలనీ సంఘ సభ్యులు, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గరుడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

మలక్ పేట ,నవంబరు 5, ప్రభాతవార్త:

మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ లోని శ్రీ శ్రీ శ్రీ గరుడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ దేవాలయంలో ప్రతినిత్యం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత
- చైర్మన్ వేమూరి రామ్ కోటేశ్వరరావు



దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ వేమూరి రామ్ కోటేశ్వరరావు, చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట ,నవంబర్ 5, ప్రభాతవార్త:

మలక్ పేట మున్సిపల్ కాలనీలో శివ భగవాన్ దేవాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయం కమిటీ చైర్మన్ వేమూరి రామ్ కోటేశ్వరరావు పర్యవేక్షణలో రుద్రాభిషేకం, పాలాభిషేకం, పుష్పాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ వేమూరి రామ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాలయంలో పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోచమ్మ దేవాలయం వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, చెగిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, ద్వారక, మోహన్ బాబు, సునీల్ శ్రీ వాస్తవ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

8వ తేది నుండి దిల్‌షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు బస్సు సౌకర్యం : డిపో మేనేజర్ సమత

మలక్ పేట , నవంబర్ 5, ప్రభాతవార్త: దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో నుంచి నవంబర్ 8వ తేదీన విహారయాత్ర, పుణ్యక్షేత్రాలు సందర్శన కోసం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సమత ఓ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుణ్యక్షేత్రాలకు, విహార యాత్రలకు దిల్ షుక్ నగర్ డిపో నుండి ప్రయాణికుల కోసం ఇప్పటివరకు పలు విహారయాత్రలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం దిల్ షుక్ నగర్ సిటీ డిపో నుండి ఇంకొక విహారయాత్ర ట్రిప్పు వెళ్లటకు బస్సును ఏర్పాటు ను చేయడం జరిగిందని ,బుకింగ్ లను కూడా మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. నవంబర్ 8వ తేదీ తేదీ శనివారం రాత్రి 9 గంటలకు దిల్ షుక్ నగర్ సిటీ డిపో నుండీ ఒక్కరోజులో అమరావతి అమరలింగేశ్వర స్వామి దేవాలయం, మంగళగిరి పానకాల నరసింహస్వామి దేవాలయం, కోటప్పకొండ త్రీ కోటేశ్వర దేవాలయాలనుదర్శించుకుని రావడం కోసం బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.టికెట్ చార్జీలు చార్జీలు పెద్దలకు రూ1500/పిల్లలకు రూ 800/ మాత్ర మేనని చెప్పారు.40 మంది కెపాసిటీ గల మెట్రో డీలక్స్ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.ఈ అవకాశమును విహారయాత్రకు వెళ్లటకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆసక్తి గల వారు దిల్ షుక్ నగర్ సిటీ డిపో యొక్క ఫోన్ నెంబర్ లలో బుచ్చిరెడ్డి 7989928321, ఎం ఎస్ రెడ్డి దీది 9063102132 సంప్రదించాలని పేర్కొన్నారు. బుకింగ్ లు ప్రారంభం అయ్యాయని, కావున బుకింగ్ చేసుకోవాలని కోరారు.

మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన జగదీష్ గౌడ్

నేరెడ్ మెట్, నవంబర్ 5,ప్రభాతవార్త : మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు కి ఇటీవల పితృవియోగం సంభవించిన నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి హరీష్ రావు గారిని, కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. హరీష్ రావు తండ్రికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్, నవీన్, శ్రీధర్ గౌడ్, కోటేశ్వర్, రాజు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ తీసుకోవాలి
: బ్యాంక్ జనరల్ మేనేజర్ డాక్టర్ సంతోష్ కుమార్

నామినీకి చెక్‌ను అందజేస్తున్న బ్యాంక్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, సునీత రెడ్డి, అనిల్ కుమార్ తదితరులు

మలక్ పేట జోన్ ప్రతినిధి, నవంబర్ 5 ,ప్రభాతవార్త:

వినియోగదారులు దీర్ఘకాలిక రుణం తీసుకున్నప్పుడు తప్పని సరిగా ఇన్సూ రెన్స్ తీసుకోవాలని ఐడిబిఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ డాక్టర్ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ ఐడిబిఐ బ్రాంచ్ 2024 ఆగస్టులో హోమ్ లోన్ తీసుకున్న రుణ గ్రహీత బ్రెయిన్ డేడ్ కావడంతో ఆకస్మికంగా మృతి చెందారు. మృతి చెందిన సదరు వ్యక్తి ఏజస్ ఫెడరల్ లైఫ్ ఇన్సూ రెన్స్ సురక్షిత పాలసీ తీసుకోవడం వల్ల గృహ రుణం మొత్తాన్ని బ్యాంకు చెల్లించి నామినీకి ఐడిబిఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ డాక్టర్ సంతోష్ కుమార్, సునీత రెడ్డి, బ్రాంచ్ సెంటర్ హెడ్ అనిల్ కుమార్ లు ఆస్తి పత్రాలు అందజెసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మధ్యతరగతి కుటుంబానికి సొంత ఇల్లు ఒక కల అని, ఆ కల నెరవేర్చుకునే క్రమంలో భీమా అనేది సహకారమవుతుందని, ఆపద సమయంలో అండగా ఉంటుందని వివరించారు. ఇన్సూ రెన్స్ అనేది ఆదనపు భారంగా ప్రజలు భావిస్తున్నారని, ఇటువంటి కష్ట కాలంలో ఇన్సూ రెన్స్ అనేది ఆ సొంత ఇంటికి సహకారంగా ఉంటుందని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బ్యాంకు లోన్ తీసుకునే సమయంలో బ్యాంకు సిబ్బంది మాకు ఇన్సూ రెన్స్ గురించి అవగాహన కల్పించడం జరిగిందని, దీంతో మేము ఇన్సూ రెన్స్ తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఇటువంటి ఆపద సమయంలో మాకు క్లేయిం ఇప్పించిన బ్యాంకు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

భక్తులతో కిటకిటలాడిన కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం

ఎంపి ఈటెల రాజేందర్‌కు ఆశీర్వచనం అందజేస్తున్న అర్చకులు

సైదాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి తరలివచ్చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లలో నిలబడి దైవ దర్శనం చేసుకున్నారు. ఉదయం పుష్కరిణి పూజ అనంతరం ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక సింధూర అభిషేకం నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని ప్రసాదం, టిక్కెట్ల జారీకి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ టి.రామకృష్ణారావు, సహాయ కమీషనర్ ఏ.చంద్రశేఖర్, దేవాదాయ శాఖ ప్రభుత్వ ప్లీడరు మంగ్లీ నాయక్, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి లావణ్యతో పాటు పాలక మండలి చైర్మన్ సత్యనారాయణరెడ్డి, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శ్రీ సత్యదేవుడి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం.

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు దృశ్యం.

రామంతాపూర్, నవంబరు 5 ప్రభాతవార్త : రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ కమిటి ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఇ.ఎన్.విజయ భారతి, శంకర్, అభివృద్ధి కమిటి సభ్యులు పూస సత్తయ్య, ఎ.జగదీష్‌కుమార్, జి.విజయభాస్కర్, కె.అంబిక, ఎం. బాబురావు, కె.అశోక్ తదితరుల ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వత్రాలు నిర్వహించారు. ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటలకు, తిరిగి ఉదయం 11 గంటలకు వత్రాలు నిర్వహించారు. భక్తుల గోత్ర నామాలతో రుద్రాభిషేకం చేశారు. కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా ఆలయంలో వివిధ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ప్రతి ఏటా ఉత్సవాలు అంగరంగ వైభవంగా చేస్తామని తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

గడ్డం ఎన్‌క్లేవ్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

రోడ్ల పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, గడ్డం ఎన్‌క్లేవ్ కాలనీవాసులు

సరూర్‌నగర్, నవంబర్ 5 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ గుర్రంగూడ గడ్డం ఎన్‌క్లేవ్ ఫేస్-2 కాలనీలో సిసి రోడ్ల నిర్మాణపు పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. కార్పొరేషన్‌కు సంబంధించిన గత పాలకవర్గంలో ఈ కాలనీకి రోడ్లు మంజూరు అయ్యాయి. అయితే పెండింగ్‌లో ఉన్న రోడ్డ పనులు ఎట్టకేలకు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాలనీలోని రోడ్ నెంబర్ 1, 2, 3, 4 లలో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణపు పనుల ప్రారంభోత్సవంలో ఎఐసిసి తరుణ్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, స్థానిక కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నర్సింహాగౌడ్, ప్రధాన కార్యదర్శి ఎల్.రాజు, ఉపాధ్యక్షుడు లచ్చిరెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, జంగారెడ్డి, శ్రీను, సుమన్, మహిళలు స్వరూప, జ్యోతి, పావని, స్వాతిలతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. కాగా గడ్డం ఎన్‌క్లేవ్‌లో రోడ్ల నిర్మాణానికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమీషనర్ సరస్వతిలకు రాఘవేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వెలుగుగుట్ట ఆలయంలో కార్తీక మాస పూజలు

వెలుగు గుట్ట ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలు వెలిగిస్తున్న భక్తులు దృశ్యం.

ఉప్పల్, నవంబరు 5 ప్రభాతవార్త : ఉప్పల్ వెలుగుగుట్ట ఆలయంలో కార్తీక మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పెద్దిగారి శ్రీకాంత్ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా అక్టోబరు 22 నుంచి ఈనెల 20వ తేది వరకు ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పెద్దిగారి శ్రీకాంత్, గొరిగె మల్లేష్ తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయంలో స్వామి వారిని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం శ్రీ మల్లికార్జునస్వామి వారికి ఏకవార రుద్రాభిషేకం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గర్భాలయంలో సామూహిక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, వాయులింగం, పూజలు, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా ఆలయంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. ఉత్సవాల సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అన్నదాతలు విజయ్‌కుమార్, రాజులను ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీకాంత్ సత్కరించారు.కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

18వ డివిజన్‌లో సిసి కెమెరాల ప్రారంభం

సిసి కెమెరాలను ప్రారంభించిన పారిజాత నర్సింహారెడ్డి: చిత్రంలో బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్ తదితరులు

సరూర్‌నగర్, నవంబర్ 5 ప్రభాతవార్త:

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 18వ డివిజన్‌లో మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి విరాళంగా ఇచ్చిన రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన మాజీ మేయర్ పారిజాత, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి దంపతులు బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి సిసి కెమెరాలను ప్రారంభించారు.కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్, స్థానిక అయోధ్యనగర్, విజయపురి కాలనీ, ప్రైడ్ హిల్స్, మెగా బృందావన్ కాలనీ సంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

దేవాలయానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

సరూర్‌నగర్, నవంబర్ 5 ప్రభాతవార్త: దేవాలయానికి వెళ్తున్నానని ఇంటి నుండి బయలు దేరిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం అల్మాస్‌గూడకు చెందిన పగడాల కృష్ణ (49) వృత్తిరీత్యా బార్బర్. స్థానిక ఎస్‌వైఆర్ కాలనీలో కుటుంబంతో కలిసి నివసిస్తున్న ఆయన ఈ నెల 2వ తేదీన ఉదయం 6.30 గంటలకు హనుమాన్ దేవాలయానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. అయితే ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు కృష్ణ కోసం గాలించారు. ఫలితం లేకపోవడంతో ఆయన భార్య పగడాల మమత మంగళవారం మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ సిహెచ్ శ్రీనివాసరావు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పండుగలు సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి
: దేవాలయ ఫౌండర్ బాబు సుదర్శన్

ఓల్డ్ మలక్ పేట్ హనుమాన్ దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బాబు సుదర్శన్ తదితరులు

మలక్ పేట, నవంబర్ 5 ప్రభాతవార్త:

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ఓల్డ్ మలక్ పేట హనుమాన్ దేవాలయం ఫౌండర్ బాబు సుదర్శన్ పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని దేవాలయంలో భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ దేవులపల్లి నరసింహారావు, సాయి కృష్ణ, అమర్నాథ్ గౌడ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ ,వినోద్ కుమార్, చుక్క కృష్ణ, రాజు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ పనుల పరిశీలన

బాక్స్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, నవంబరు 5 ప్రభాతవార్త: ఐఎస్ సదన్ డివిజన్ పూర్ణోదయ కాలనీలో రూ.60లక్షల వ్యయంతో చేపడుతున్న బాక్స్ డ్రైన్ పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్‌రెడ్డి, అమరేష్, శ్రీధర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదిరెడ్డి, రవీందర్‌రెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహా పడిపూజ

అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మధురఉపేందర్ రెడ్డి

ఎల్.బి.నగర్, నవంబర్ 5 ప్రభాతవార్త: హరిహర సుత అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, గురుస్వామి ఏలిమినేటి సంజీవరెడ్డి నివాసంలో బుధవారం నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడి పూజలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధురఉపేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లని వస్త్రాలు, తులసిమాల ధరించిన అయ్యప్పస్వామి భక్తులు మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్పస్వామిని కొలుస్తూ భజనలు చేస్తూ పలు భక్తి గీతాలు పాడారు. ఈ కార్యక్రమంలో పున్న కృష్ణయ్య, పాము యాదగిరి, పెద్దపూర సైదులు, పగడాల ఎల్లన్న, వసుంధర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గరుడ హోమం

హోమంలో పాల్గొన్న గురుమాత దివ్యరమణ చక్రవర్తుల

ఎల్.బి.నగర్, నవంబర్ 5 ప్రభాతవార్త: శ్రీలక్ష్మినారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో గురుమాతా దివ్యరమణ చక్రవర్తుల ప్రత్యక్ష పర్యవేక్షణలో కార్తీక పౌర్ణమి సందర్భంగా గరుడ హోమం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీలోని శ్రీలక్ష్మీనారాయణ సేవా సమితి నిర్వహణలో హోమం కార్యక్రమం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యరమణ చక్రవర్తుల మాట్లాడుతూ పౌర్ణమికి జరిగే గరుడ హవనం, శ్రీమహావిష్ణువు వాహనమైన గరుత్మంతుడిని పూజిస్తూ చేసే ఒక పవిత్రమైన అగ్ని ఆచారమని, ఇది చెడు శక్తులను తొలగించి, దైవిక రక్షణను, ఆరోగ్యాన్ని, సంపదను ప్రసాదిస్తుందని, గరుడుడు అనంతమైన శక్తి, జ్ఞానానికి ప్రతిరూపమన్నారు. గరుడుడు పాములను సంహరించేవాడని, నాగదోషాలు ఉన్నవారు ఈ హోమం చేయిస్తే ఉపశమనం లభిస్తుందని, చేతబడి, నరదృష్టి, ఇతర ప్రతికూల శక్తుల ప్రభావం నుండి రక్షణ లభిస్తుందన్నారు. ఆరోగ్య వృద్ధి, శారీరక, మానసిక అనారోగ్య సమస్యల నుండి విముక్తి పొంది మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంఎణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ వెంకటరమణాచార్య, చంద్రశేఖర్, శివానంద అగర్వాల్, సహస్ర, ధృతిశ్రీ చక్రవర్తుల, జస్పాండ్‌పటేల్, అశోకేజైన్, దయాకర్ పాల్గొన్నారు.

కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

కార్మికులకు ఇన్సూ రెన్స్ కార్డులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

వనస్థలిపురం. నవంబర్.5.ప్రభాతవార్త :

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో అంకిత ఎన్జీవో టీం వారి తరపున కార్మికులకు ఇన్సూ రెన్స్ కార్డులు మరియు ఇశ్రమ కార్డులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారు మరియు వనస్థలిపురం సబ్ ఇన్స్పెక్టర్ గౌతమ్ గారితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ కార్మికుల రెక్కల కష్టానికి వెలకట్టలేమని, వారి త్యాగం అసామాన్యమైనదని తెలిపారు,శ్రామికుల హక్కులను కాపాడుతూ వారి జీవన భద్రతకు భరోసాను పెంచాయన్నారు.ఈ కార్యక్రమంలో హరిహరపురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్,అంకిత ఎన్జీవోస్ టీం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బ్రహ్మం, యూనియన్ అధ్యక్షులు నరసింహ, రామస్వామి మరియు తదితరులు ఉన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

స్వామివారి పూజలో పాల్గొన్న దేవాలయ కమిటీ సభ్యులు

ఎల్.బి.నగర్, నవంబర్ 5 ప్రభాతవార్త:

కార్తీకపౌర్ణమి సందర్భంగా గడ్డిఅన్నవర క్షేత్రంలోని శ్రీవీర వేంకటసత్యనారాయణస్వామి దేవస్థానంలో బుధవారం సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు నిర్వహించారు. దీంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శ్రీసత్యనారాయణస్వామి, శివలింగనికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే దేవాలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటల నుంచి విడతలవారీగా సత్యనారాయణస్వామి వ్రతాలు జరిగాయి. స్వామి వ్రతం చేసుకున్న భక్తులకు దేవాలయంలో అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సబ్యులు దేవరం లింగారెడ్డి, చకిలం రమణయ్య,వక్కలంక శ్రీనివాస్‌రావు, కోశాధికారి భాషపాక సంతోష్‌కుమార్, ఎస్ఆర్. శ్రీనివాస్, ఏఎన్.రావు, మార్గం రమేష్,ఊర నరసింహగుప్త, కుమారస్వామి, నాగేందర్, బచ్చు సత్యనారాయణ, వసంత్‌మనోహర్, రాములు, సత్యనారాయణ, సుబ్బ రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా వైద్యం అందించాలి : ఎమ్మెల్యే

చిలుకానగర్‌లో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్